## పెద్దల సబ్బాతుబడి పాఠములు

# నిబంధన

## రెండవ త్రిమాసం



**ఏప్రిల్, మే, జూన్ - 2021**

గ్రంథకర్త :

**జర్హాడ్ ఎఫ్ హేజల్**

అనువాదం :

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక


| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | ఏమి సంభవించినది? | మార్చి 27-ఏప్రిల్ 2 | 7 |
| 2. | ప్రథమ నిబంధన | ఏప్రిల్ 3-9 | 15 |
| 3. | అన్ని భావితరములు | ఏప్రిల్ 10-16 | 23 |
| 4. | నిత్యనిబంధన | ఏప్రిల్ 17-23 | 31 |
| 5. | వాగ్దాన సంబంధులైన పిల్లలు | ఏప్రిల్ 24-30 | 39 |
| 6. | అబ్రహాము యొక్క సంతానము | మే 1-7 | 48 |
| 7. | సీనాయి యొక్క నిబంధన | మే 8-14 | 56 |
| 8. | నిబంధన ధర్మశాస్త్రము | మే 15-21 | 65 |
| 9. | నిబంధనకు గురుతు | మే 22-28 | 73 |
| 10. | క్రొత్త నిబంధన | మే 29 - జూన్ 4 | 82 |
| 11. | క్రొత్త నిబంధన గుడారము | జూన్ 5-11 | 91 |
| 12. | నిబంధన విశ్వాసము | జూన్ 12-18 | 101 |
| 13. | క్రొత్త నిబంధన జీవితము | జూన్ 19-25 | 110 |

సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **సొరయ హుమయూని** |
| సహాయ సంపాదకుడు | : | **మార్జీ ఇంగ్లీష్** |
| సహ సంపాదకుడు | : | **షారోన్ థామస్ క్రూస్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టినన్** |
| పసిఫిక్ ప్రెస్ కో ఆర్డినేటర్ | : | **వెండీ మార్కమ్** |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | **డ్వెయిన్ ఎస్ మాండ్** |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.


సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

ఫోన్ : 040-23200079, 23201832

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# <u>పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము</u>

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |

**<u>సూచనలు :</u>**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్థగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ...................................................... పాస్టరు ..............................................

# ఉపోద్ఘాతం : నిబంధన

1588లో యవనస్తురాలైన ఒక ఆంగ్లేయ స్త్రీ (ఏడు నెలల గర్భవతి) సముద్రమువైపు చూస్తుండగా స్పెయిన్ దేశమునకు చెందిన, ఆయుధములతో కూడిన 130 యుద్ధ నౌకలు ద్వీపముపై దాడి చేయుటకు సిద్ధపడుచున్న దృశ్యమును చూచి భయముతో నెలలు నిండకముందే ప్రసవించినది. భయమే ఆమెకు పురుడుపోసే మంత్రసాని అయ్యింది. ఆమె బిడ్డ థామస్ హాబ్స్. నిజానికి తల్లి యొక్క భయము వలన జన్మించినవాడు. తరువాత కాలములో ఐరోపాలోనే భయమును పోగొట్టే గొప్ప రాజకీయవేత్తగా రచయితగా ఎదిగాడు.

అతడు జీవించిన ఆ కాలములో ఇంగ్లండు దేశము అంతర్యుద్ధముతోను, విరామములేని మత కల్లోలముతోను కుదేలైపోయి ఉన్నది. అటువంటి పరిస్థితిలో ఒక బలమైనటువంటి మరియు అందరిని కలుపుకొని పరిపాలించగలిగే ప్రభుత్వము లేనప్పుడు, అస్థిరత వలన భయము, శత్రు దేశము వారిని ఎప్పుడూ ఓడించేస్తుందో అనే భయము అన్నిటికన్నా ముఖ్యముగా పరిస్థితులను బట్టి మరణము తప్పదేమో యనెడి భయము వారిని వెంటాడుతూ ఉంటుందని హాబ్బు వ్రాసాడు. ప్రజలందరూ అందరికీ వ్యతిరేకంగా యుద్ధము చేస్తున్నారు. ఏదైనా రాజ్య కార్యాలయమందు సమూలముగా మార్పులు తేగలిగే చర్యలు చేపట్టనియెడల మానవ జీవితము ఒంటరితనముతోను, పేదరికముతోను కఠోరముగాను, క్రూరత్వముతోను మరియు స్వల్ప కాలమే జీవించే విధముగా ఉంటుందని హెచ్చరించాడు.

అయితే పరిష్కారమార్గము ఏమిటి? ఒకే ఒక పరిష్కారమున్నదని హాబ్బు చెప్పుచున్నాడు. ప్రజలు వారంతటవారిని ఒకే అధికారము క్రింద, ఒకే చట్టముక్రింద మరియు వారిపై పూర్తి అధికారమును కలిగియుండే వ్యవస్థకు వారు సమర్పించుకోవాలి. పరిపాలించువాడు ఒక వ్యక్తియైన లేక అనేకమందితో కూడిన ఒక చట్ట సభయైనా, అతనికి లేక ఆ సభకు సార్వభౌమాధికారము కలిగి యుండాలి. అప్పుడు మాత్రమే ఈ విపరీత పరిస్థితిలో మార్పు వచ్చి ప్రజలు శాంతి సమాధానముతో భద్రత కలిగి జీవించగలరు. ఈ విధముగా ప్రజల యొద్ద నుండి అధికారమును సార్వభౌమాధికారికి అప్పగించుటను 'నిబంధన చేయుట' అని హాబ్బు చెప్పుచున్నాడు.

'నిబంధన' అనే ఆలోచన మొట్టమొదటగా హాబ్బుకు కలిగినదికాదు. కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే ఇశ్రాయేలీయులతో దేవుడొక నిబంధన చేసియున్నాడు. నిబంధన యొక్క మూలాలు ముందే ఉన్నట్లు కాలము మనకు చూపిస్తున్నది. ప్రజలు చొరవ తీసుకొని వారంతట వారు ప్రకటించుకున్న నిబంధనతో పోల్చి చూచినచో, ఇపుడు చర్చించుకొనబోవు నిబంధనను భూమ్యాకాశములు సృజించిన నిజమైన సార్వభౌమాధికారి ప్రకటించాడు. మానవులు ప్రకటించిన నిబంధన కాదు. హాబ్బు చెప్పినట్లు ప్రజలు ప్రకటించుకొనిన 'నిబంధన' భయము వలన ప్రకటించుకున్నదైయుంది. అయితే దేవుడు

ప్రకటించిన నిబంధన ప్రేమ ద్వారా ప్రోత్సాహింపబడినదై యుంది. పతనమైన మానవాళి యెడల ఆయనకున్న ప్రేమ ఆ విధముగా నడిపించినది. అదే ప్రేమ ఆయనను సిలువ మీదికి కూడా నడిపించింది.

క్రీస్తు మన యెడల నెరవేర్చిన దానిని బట్టి దేవునిని ప్రేమించుచున్నాము. హబ్బు చెప్పిన నిబంధన విషయములో ప్రజలు తమ హక్కులను వదులుకొని సార్వభౌమాధికారికి భయముతో లొంగిపోయారు. ఆ విధముగానే మనము కూడా మన భయములను, పాపపు మార్గములను మంచి చెడ్డ విషయమై మనకు ఏర్పడిన భావములను దేవునికి సమర్పించుకొనవలసి యున్నాము. మనకు ఏదో మేలు చేస్తాడని ఆవిధముగా చేయుట కాదు గాని నిజమైన సార్వభౌమాధికారియైన యేసుక్రీస్తునందున్న విమోచనను బట్టి ఇప్పటికే ఆయన మన యెడల నెరవేర్చిన కార్యములను బట్టి మనము ఆయనకు సమర్పించుకొనవలసియున్నాము.

ఇదంతా ఏవిధంగా పనిచేస్తుంది? అది కేవలం మార్పిడి చేసుకొనుట ద్వారా సాధ్యమవుతుంది. క్రీస్తు మన పాపములను తీసుకొని ఆయన నీతిని మనకు అనుగ్రహిస్తాడు. అప్పుడు మనము నీతిమంతులముగా దేవుడు పరిగణిస్తాడు. ఆవిధముగా ఇక పాపము మనకు ఆరోపించబడదు.

అంతటితో ఇది ఆగిపోదు. యేసు యొక్క రక్తము పాపక్షమాపణను కలుగజేయుటే కాక అది పరిశుభ్రము చేయును, స్వస్థపరచును. పాపము ప్రవేశించక పూర్వము మానవుడు ఏ స్థితిలో ఉన్నాడో ఆ స్థితిలోనికి పునరుద్ధరించును. దేవుడు తన పరిశుద్ధ ధర్మశాస్త్రమును మన హృదయ మాంసపు పలకపై వ్రాస్తాడు. అది మన జీవితమును దేవునితో నిబంధనా బాంధవ్యము కలిగి జీవించే విధముగా నడిపిస్తుంది.

గ్రంథకర్తయైన జెరహర్డు ఎఫ్ హేజల్ పిహెచ్‌డి ఆచార్యుడుగా ఆంద్రూస్ విశ్వ విద్యాలయములో పాతనిబంధన మరియు బిబ్లికల్ థియోలాజీ శాఖలో 27 సం॥లు పనిచేసి యున్నారు. 1981–88 వరకు సెమినరీ డీన్‌గా పనిచేసియున్నారు.

1వ పాఠం మార్చి 27-ఏప్రిల్ 2

# ఏమి సంభవించినది?

సబ్బాతు మధ్యాహ్నము మార్చి 27

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : కీర్తన 100:3; అపో॥కా 17:26; ఆదికా 2:7, 18-25; ఆది కా 1:28,29; ఆది 3:15.**

**కంఠతవచనం : "దేవుడు - మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను. స్త్రీని గాను పురుషునిగాను వారిని సృజించెను" ఆదికాండము 1:26,27.**

బైబిలులోని మానవుల యొక్క సృష్టి వృత్తాంతము నిరీక్షణ, సంతోషము మరియు పరిపూర్ణతతో నిండియున్నది. దేవుడు తాను ప్రతి దినము చేసిన సృష్టిని చూచి అది 'మంచిది' అని చెప్పెను. నిజముగా దానిలో తుఫానులు, భూకంపములు, కరువు మరియు వ్యాధులవంటివి లేవు. అటువంటి స్థితిలో ఏమి సంభవించినది?

ఆరవ దినమున దేవుడు ఆయన స్వరూపమందు ఆయన పోలిక చొప్పున నరులను సృష్టించి, ఆ దినమున ఆయన చేసిన సృష్టిని చూచి చాలా మంచిదిగా నుండెను అని ప్రకటించెను. ఆదికాండములోని వృత్తాంతమంతటిలో ఆరవదినమున దేవుడు చేసిన సృష్టి విధానము వేరొక దానిలో ఎక్కడ కనిపించలేదు. అవును ఆ నరులు దేవుని స్వరూపమందు నిర్మింపబడ్డారు గనుక ప్రతి విషయములోను ఉండవలసిన రీతిలో పరిపూర్ణులుగా ఉన్నారు. ఆ నరులలో నరహంతకులు, దొంగలు, అబద్ధకులు, మోసగాళ్ళు మరియు దుష్టులు లేరు. అటువంటి స్థితిలో ఏమి సంభవించినది?

ఈ వారము పాఠములో దేవుడు ఆదియందు ఏమి చేసాడో, ఆ సృష్టిని పరిశీలిద్దాము. అటు తరువాత అటువంటి పరిపూర్ణమైన సృష్టికి ఏమి సంభవించినదో అధ్యయనము చేయబోవుచున్నాము. చివరగా "చెడిపోయిన విషయాలను సరిచేయుటకు దేవుడు ఏమి చేసాడు" అనే ధ్యానాంశమును చర్చించనైయున్నాము.

**ఈ వారం పాఠములోని ముఖ్యాంశములు**

**ఆరంభములను గూర్చి బైబిలు ఏమి బోధించుచున్నది? మానవులతో దేవుడు ఎటువంటి బాంధవ్యమును కోరుకుంటున్నాడు? మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము యొక్క ఉద్దేశము ఏమిటి? ఆదామవ్వలు పాపములో పడిపోయిన వెంటనే వారికి ఇవ్వబడిన నిరీక్షణ ఏమిటి?**

**– ఏప్రిల్ 3 సబ్బాతు దినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.**

ఆదివారం మార్చి 28

## క్రింద వరకు తాబేళ్ళు

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" ఆది 1:1

ఒక శాస్త్రజ్ఞుడు సూర్యుని చుట్టూ గ్రహములు ఒక నిర్ణీత కక్ష్యలో తిరుగుచున్నవనియు, మరియు నక్షత్ర వీధి (గాలక్సీ) యొక్క కేంద్రములో సూర్యుడు ఉన్నాడని వివరించుచుండగా నల్లని టెన్నీసు బూట్లు ధరించిన ఒక వృద్ధురాలులేచి, భూమి ఒక తాబేలు మీద కూర్చొని, చదునుగా ఉన్న గుండ్రని వస్తువువలె ఉన్నది అని చెప్పింది. అంతట పరిహాసముగా ఆ తాబేలు దేని మీద కూర్చున్నది అని శాస్త్రజ్ఞుడు అడుగగా వేరొక తాబేలు మీద కూర్చున్నదని చెప్పింది. ఈ విధముగా ఒక తాబేలు మీద వేరొక తాబేలు కూర్చుందని చెప్పుతూ ఆమె చటుక్కున లేచి తన వ్రేలును ఆ శాస్త్రజ్ఞుని ముఖము మీద పెట్టి "బాబూ, నీవు నెమ్మదిగా ఉండు. క్రిందవరకు ఒక దాని మీద ఒకటి చొప్పున తాబేళ్ళు వున్నవి" అని చెప్పింది.

ఆ కథ వినుటకు ముచ్చటనిపించినా మానవుని యొక్క ఉనికికి సంబంధించిన చాలా ప్రాముఖ్యమైన విషయమును గూర్చి వర్ణించుచున్నది. విశ్వము ఏ రీతిలో ఉన్నది? ఈ లోకములో మనము జీవించాలి అనే తీర్మానము మనది కాకపోయినను ఇక్కడ మనమెందుకు ఉన్నాము? ఈ లోకము ఏమైయున్నది? ఇక్కడకు ఏవిధముగా వచ్చాము? చివరకు మన మందరము ఎక్కడకు వెళ్ళ బోవుచున్నాము? ఇవి సర్వసాధారణముగా మానవులడిగే ప్రశ్నలు. వీటి జవాబులు మనము ఏవిధముగా జీవించాలనే దానిపై ప్రభావము చూపిస్తాయి.

**ఈ క్రింది వాక్యములను పరిశీలించండి. ఆది 1:1; కీర్తన 100:3; యెష 40:28; అపొ॥కా 17:26; ఎఫెసి 3:9 మరియు హెబ్రి 1:2,10. పైన పేర్కొనబడిన కొన్ని ప్రశ్నలకు ఈ వాక్యాలు వాటంతట అవి ఏవిధముగా జవాబునిస్తున్నాయి? ఈ వాక్యములన్నింటిలో సమానముగా ఉన్న ఒక విషయమేమిటి?**

ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే ఆది 1:1 గాని లేక ఇతర వాక్యాలలోగాని, ప్రభువు సృష్టికర్తయైయున్నాడని నిరూపించుకునే ప్రయత్నము ఆయనంతట ఆయన చేయుటలేదు గాని ఎటువంటి వివరణ ఇవ్వకుండానే చాలా స్పష్టముగా ఆ విషయాన్ని చెప్పడం జరిగింది. అందుచేత దానిని విశ్వాసముతో మనము అంగీకరించాలి లేక తిరస్కరించాలి. సృష్టి క్రమము ఏవిధంగా జరిగిందో మనమెవ్వరము చూడకుండానే ఇక్కడ ఉన్నాము కాబట్టి విశ్వాసముతో దానిని అంగీకరించవలసియున్నాము. తర్కశాస్త్రము ప్రకారము ఆలోచించినా మనకు వేరే అవకాశములేదు. మతరహిత లౌకిక వాదులు కూడా సృష్టి సమయములో అక్కడ లేరు కాబట్టి సృష్టిని మరియు సృష్టికర్తను నమ్ముచున్న మనవలెనె వారు కూడా విశ్వాసమార్గమునే అనుసరించాలి.

**అకస్మాత్తుగా మనమిక్కడ ఉన్నామనుకొనుట కన్నా ఒక సృష్టికర్త మనలను తన ఉద్దేశపూర్వకముగా ఇక్కడ పెట్టాడని విశ్వాసముతో నమ్ముటకు గల కొన్ని కారణములను వ్రాయండి.**

సోమవారం మార్చి 29

## దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను

దేవుడు మానవజాతిని పురుషునిగాను, స్త్రీనిగాను తన స్వరూపమందు సృజించెను (ఆది 1:27) అని బైబిలు చెప్పుచున్నది. ఈ భావమును ఉపయోగించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. దేవుడు మనలను తన స్వరూపమందు సృజించెను అనగా అర్ధమేమిటి? ఏవిధముగా మనము "ఆయన స్వరూపమందు" ఉన్నాము?

2. ఆదికాండము యొక్క వృత్తాంతము ప్రకారము మానవజాతిని కాకుండా వేరొక దానిని "దేవుడు తన స్వరూపమందు" సృజించెనా? లేని యెడల మనలో ఉన్న ఆ ప్రత్యేకత మన హోదాను గూర్చి ఏమి చెపుతుంది? భూమి మీద ఆయన చేసిన ఇతర సృష్టితో పోల్చుకున్నపుడు మనలో ఉన్న ప్రత్యేకత నుండి ఏ పాఠములను నేర్చుకొనగలము?

3. దేవుడు చేసిన సర్వ సృష్టితో పోల్చుకున్నపుడు మానవుని సృష్టి వృత్తాంతము నుండి ఇంకా ఏమి కనుగొనగలము? (ఆది 2:7; 18–25) చూడుడి.

మనము దేవుని గూర్చి మానవ పరిభాషలో మాట్లాడుచున్నను ఆయన ఒక 'ఆత్మ స్వరూపి' (యోహాను 4:24)యై యున్నాడనే విషయాన్ని మరచిపోకూడదు. ఆయన దైవికమైన గుణాలు కలిగినవాడు. ఆయన చుట్టూ ఎంత మర్మము దాగియున్నను మన భౌతిక మానసిక మరియు ఆధ్యాత్మిక స్వభావము చేత ఎంతో కొంత వరకు ముఖ్యముగా ఆధ్యాత్మిక మరియు మానసిక విషయాలలో సృష్టికర్తయైన దేవుని ప్రతిబింబింపచేయుచున్నామని బైబిలు చెప్పుచున్నది. సృష్టి అంతటితో పోల్చి చూచినపుడు కేవలము మానవుని యొక్క మనసుకు మాత్రమే దేవునితో బాంధవ్యము పెంచుకునే సామర్ధ్యము కలిగియున్నది.

దేవుడు స్త్రీని నిర్మించిన రీతిలో ఒక ప్రత్యేకతను చూపాడు. పురుషుడు మరియు స్త్రీ ఇరువురు కూడా దేవుని స్వరూపమందే సృష్టింపబడిరి. వారిరువురిలో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భావము ఎక్కడా చూపించలేదు. ఇరువురూ ఒకే పదార్ధముతో నిర్మింపబడ్డారు. ఇద్దరిని సమానముగా చేసి వారితో ఒక ప్రత్యేక అనుబంధమును ఆయన కలిగియుండే విధముగా "సమాన అవకాశములను వారికి అనుగ్రహించెను. దేవుడు వారికి అనుగ్రహించిన స్వభావముల ద్వారా ఆయనకు మహిమను తీసుకొనిరావలసియున్నారు".

"ఆదామునకు దేవుడే ఒక సహచారిణిని యిచ్చాడు. ప్రేమయందును ఆదరణయందును ఆదాముతో ఒకటైయుండి అన్ని విషయాలలో సహచారిణిగా ఉండుటకు ఒక సహాయిని"ని

అనుగ్రహించెను. అందుచేత ఆమె యజమానిగా అతడిని తన కట్టుబాటులో ఉంచుకొనుటగాని లేక ఆమె తనకన్నా తక్కువైనట్లు అతడు భావించి తన కాళ్ళ క్రింద ఆమెను త్రొక్కివేయుట గాని చేయకూడదు. ఆమె తన ప్రక్కన తనతో సమానమని భావించి పురుషుడు ఆమెను ప్రేమించి మరియు సంరక్షించవలెను"-ఎలెన్ జి.వైట్ పితరులు మరియు ప్రవక్తలు పుట 46.

## మంగళవారం మార్చి 30

## దేవుడు మరియు మానవజాతి కలిసి (ఆది 1:28,29)

మానవ జాతితో దేవుడు మొట్టమొదటగా మాట్లాడిన మాటలను పరిశుద్ధ లేఖనాలలో చూడండి. "మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించండి" అని వారికి చెప్పెను. వారిని పోలిన వారిని ప్రత్యుత్పత్తి (సంతానోత్పత్తి) చేయగల శక్తి లేక సామర్థ్యమును దేవుడు మానవులకు అనుగ్రహించెను. భూమిని మరియు దానిలోని సమస్తమును లోపరచుకొని ఏలుడనియు భూమి మీద ఉన్న విత్తనాలిచ్చు ప్రతిచెట్టును, మీకు ఆహారమగునని" ఆయన వారితో చెప్పెను. భౌతిక ప్రపంచముతో వారికి ఉండవలసిన బాంధవ్యమును గురించి మరియు దానితో వారు ఏవిధముగా కలిసి పనిచేయాలో పురుషునితోను, స్త్రీతోను దేవుడు మాట్లాడిన మొదటి మాటలలో కనిపిస్తున్నట్లు బైబిలు వివరించుచున్నది.

**భౌతికమైన వస్తు ప్రపంచమును దేవుడు ఏ దృష్టితో చూస్తున్నాడో అనే విషయాన్ని గూర్చి ఆది 1:28,29 మనకు ఏమి చెప్పుచున్నది? ఈ భౌతిక వస్తు ప్రపంచమును ఆనందదాయకముగా అనుభవించడంలో కొంత చెడు ఉందనే భావమును ఈ వాక్యములు సూచించుచున్నవా? ఈ సృష్టియంతటితో మనము ఏవిధంగా మెలగాలి అనే విషయములో మానవ చరిత్ర యొక్క తొలి దృశ్యాల నుండి ఎట్టి పాఠాలు నేర్చుకొనగలము?**

------------------------------------------------

------------------------------------------------

మానవునితో దేవునికున్న బాంధవ్యమును వివరించుటకు ఈ మొదటి మాటలలో ఆయనే తొలి అడుగులు వేసాడు. ఆయన వారితో మాట్లాడాడు మరియు ఆజ్ఞాపించాడు. ఈ మాటల ద్వారా మారు చెప్పడానికి వీలు లేని బాధ్యత మానవులపై ఉందని తెలియజేయుచున్నాడు.

**దేవుడు ఆదామవ్వలను ఆశీర్వదించినట్లు ఆది 1:28 చెప్పుచున్నది. దాని భావము ఏమిటి? వారికిని, వారి సృష్టికర్తకును మధ్య ఉన్న బాంధవ్యము ఎటువంటిదై యున్నదని ఈ వాక్యము వివరిస్తున్నది?**

దేవుడు తాను చూపించే దయకు స్పందించి మరియు ఆయనతో సహవాసము కలిగి సంభాషించగలిగే తెలివైన ఆదామవ్వలతో మాట్లాడియున్నాడు. సృజింపబడిన బిడ్డలుగా ఆదామవ్వలు తండ్రియైన సృష్టికర్తపై ఆశీర్వాదముల కొరకు సంరక్షణ నిమిత్తమై ఆధారపడి

యున్నారు. వారు పొందిన దానికి అర్హులు అని నిరూపించుకొనుటకు వారేమియు చేయలేదు. కేవలము వారు సంపాదించిన దానిని వారు పొందియున్నారు.

**ఆదామవ్వలు పాపములో పడక ముందు దేవునితో వారికున్న బాంధవ్యమును గూర్చి చదివాము. పాపములో వారు పడిన తరువాత ఆయన మనతో ఎటువంటి బాంధవ్యము కలిగియుండాలని కోరుచున్నాడో ఈ దినము పాఠము ద్వారా తెలుసుకొనుడి.**

బుధవారం మార్చి 31

## ఆ వృక్షము యొద్ద

"మరియు దేవుడైన యెహోవా – ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును. అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను నీవు తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" ఆది 2:16,17.

ఆదామవ్వలయొక్క స్వేచ్ఛా నిర్ణయాన్ని నిరూపించుకొనుటకు ఈ పరీక్ష ఒక అవకాశమును ఇచ్చింది. సృష్టికర్తతో వారికున్న బాంధవ్యము అనుకూలమైనదా లేక వ్యతిరేకమైనదా అని స్పందించుటకు వారిని ఈ పరీక్ష సవాలు చేసింది. వారు నీతిమంతులుగా జీవించుటకు వారికి దేవుడు స్వేచ్ఛను అనుగ్రహించాడని కూడా అది సూచిస్తుంది. వారు ఆయనకు అవిధేయులగుటకు స్వేచ్ఛ లేని యెడల, ఒకవేళ వారు దేవునికి అవిధేయులైనయెడల కలిగే పర్యవసానములను గూర్చి ముందుగానే ఆయన ఎందుకు హెచ్చరిస్తాడు?

"ఈ అధ్యాయములో ముందు చూపించిన అన్ని విషయాలు ఉత్కృష్టమైన ఈ చివరి సంఘటనకు దారిని చూపించేవిధముగా ఏర్పాటు చేయబడినవి (ఆది 2:16,17) మానవజాతి యొక్క భవిష్యత్తు అంతయు చూపబడింది (ఆది 2:16,17) మానవ జాతియొక్క భవిష్యత్తు అంతయు ఈ ఒకే ఒక నిషేధము మీద కేంద్రీకృతమైయున్నది. యెహోవా దేవుడు తన కృపను అనేక చిహ్నముల రూపములో చూపాడు. అందుచేత ఈ ఒక్క ఆజ్ఞ ఏమీ దుఃఖకరమైనది కాదు. ఆ తోటలో వృక్షము తప్ప మిగిలిన అన్ని వృక్షాల ఫలాలను వారు తినవచ్చును అనే ఒక విశాలమైన అనుమతి వారికి అనుగ్రహింపబడెను" – హెచ్ సి ల్యుపోల్డు ఆదికాండముపై వివరణము (కొలంబస్, పిహెచ్: వార్టు బర్గుప్రెస్ 1942) సంపుటి 1 పుట 127.

దేవుడు తన చిత్తమునకు విధేయత చూపించమని ఆదామవ్వలను పిలుచుట ద్వారా "నేను మీ సృష్టికర్తను, మిమ్ములను నా స్వరూపమందు నిర్మించితిని మీ ప్రాణమును కాపాడువాడను నేను, నావలన మీరు జీవించగలుగుచున్నారు. నడవగలుగుచున్నారు. మీ క్షేమాభివృద్ధి కొరకు సమస్తమును అనుగ్రహించియున్నాను. నా అధికారము క్రింద ఈ లోకమునంతటిని ఏలుటకు నిన్నొక రాజుగా స్థాపించితిని. నేను మీకు దేవుడునై యుందును.

మీరు నాకు పిల్లలైయుందురు అని వారికి జ్ఞాపకము చేసెను. ఈ ప్రత్యేకమైన ఆజ్ఞకు విధేయత చూపుట ద్వారా ఆయన మీద వారికున్న నమ్మకమును, కలిగియున్న బాంధవ్యమును రూఢిపర్చుకునే అవకాశమును వారికి అనుగ్రహించెను. ఒకవేళ దేవుని చిత్తమును వారు తిరస్కరించినచో, అది కేవలం ఆయన యొద్ద నుండి వారు స్వేచ్ఛ స్వాతంత్ర్యమును కోరుచున్నారని గ్రహించాలి.

**దేవుడు ఆదామవ్వలకు పెట్టిన పరీక్ష ఆయనయెడల వారికున్న భక్తి విశ్వాసము మీద ఆధారపడియున్నది. సమస్తమును అనుగ్రహించిన వారి సృష్టికర్త యెడల భక్తి విశ్వాసాలు చూపుదురా? లేదా అనే విషయము ఆ పరీక్ష ద్వారా తేలును. మన అనుదిన జీవితాలలో అట్టి పరీక్షలను ఎట్లా ఎదుర్కొనగలము? ఆది 2:16,17లో పేర్కొన్న ఆజ్ఞను మరొసారి పరిశీలించండి.**

గురువారం ఏప్రిల్ 1

## బాంధవ్యమును ఉల్లంఘించెను

**మనకు తెలిసిన వారిని వెంటనే నమ్ముతాము. మనకు తెలియని వారి యెడల అపనమ్మకము చూపిస్తాము. సాధారణ పరిస్థితులలో హవ్వ సాతాను యెడల అపనమ్మకమును చూపించి యుండెడిది, మరియు దేవునికి వ్యతిరేకముగా అక్కడ దాడి జరుగుచున్నది కాబట్టి ఆయనను సమర్ధించియుండెడిది. హవ్వ సహజముగా దేవుని పక్షమున ఉండగా ఆమెను ప్రక్కదారి పట్టించుటకు సాతానుడు తీసుకున్న చర్య ఏమిటి? (ఆది 3:1-6).**

---------------------------------------------

---------------------------------------------

‘‘హవ్వ చేసిన ఆజ్ఞాతి క్రమము ఎంత ఆందోళన పూరితమైనను, చింతింపదగినదైనను ఆమె తీసుకున్న నిర్ణయము వలననే మానవ కుటుంబము దుఃఖము మరియు శిక్షకు గురైనదని అనుకోనవసరము లేదు గాని, దేవుడు చాలా స్పష్టముగా యిచ్చిన ఆజ్ఞను పూర్తిగా అర్ధము చేసుకొని కూడా ఆదాము ఉద్దేశపూర్వకముగా వేసుకొనిన తీర్మానము అతడిని పాపము చేయుటకు నడిపించుటయేగాక తప్పింపశక్యము గాని మరణము మానవ జాతియంతటి మీదకు తెచ్చెను. హవ్వ మోసగించబడినది. ఆదాము మోసగించబడలేదు” ఎస్ డి, ఎ బైబిలు వ్యాఖ్యానము, సంపుటి 1, పుట 21.

ఆ విధముగా దేవుని ఆజ్ఞను నిర్లక్ష్యము చేసి ఘోరముగా మీరుట వలన దేవునికిని, మానవజాతికిని మధ్య ఉన్న బాంధవ్యము తెగింది. దేవునితో బహిరంగముగా వారికున్న సహవాసమును అది మార్చివేయుట ద్వారా దేవుని సన్నిధి నుండి భయముతో వారు పారిపోయే

పరిస్థితి ఏర్పడింది (ఆది 3:8-10) వారి మధ్యవున్న సహవాసము మరియు అన్యోన్య సంబంధము ఘోరముగా దెబ్బతిన్నది. పాపము ప్రవేశించుటతో పాటు దానియొక్క వికృత ఫలితములు వారిని వెంబడించాయి. ఏదైనా ఒకటి చేయనిచో మానవజాతి శాశ్వత వినాశనమును ఎదుర్కొనవలసియున్నది.

**ఈ విషాదపరిణామముల మధ్య నిరీక్షణ మరియు వాగ్దానమునకు సంబంధించి దేవుడు పలికిన మాటలు ఏమిటి? (ఆది 3:15 చూడుడి).**

---------------------------------------------

---------------------------------------------

ఆశ్చర్యకరముగా, నిరీక్షణకు సంబంధించిన ప్రవచన వాక్యమును దేవుడు పలికాడు. సర్పమునకును, స్త్రీకిని, ఆమె సంతానమునకును మరియు అతని సంతానమునకును మధ్య దేవుని చేత నియమింపబడిన వైరము ఏర్పడినది. దీనికి ముగింపుగా స్త్రీయొక్క సంతానము నుండి వచ్చు మెస్సీయా సాతాను యొక్క తల మీద చావు దెబ్బ కొట్టును. సాతానైతే కేవలము మెస్సీయా యొక్క మడిమె మీద కొట్టును. దిక్కులేని స్థితిలో ఉన్న ఆదామవ్వలకు వాగ్దానము చేయబడిన మెస్సీయా ద్వారా నిరీక్షణ కలుగుటయేగాక అది దేవుని నుండి వచ్చినది కాబట్టి వారి యొక్క జీవిత ఆశయములో మార్పు సంభవించెను.

**ఆది 3:9 చదువుడి. ఇక్కడ దేవుడు ఆదామవ్వలను "మీరు ఎక్కడ ఉన్నారని అడిగెను" వారెక్కడ ఉన్నారో దేవునికి తెలుసుగాని అపరాధ భావముతో నిండియున్న మానవజాతిని తిరిగి తన యొద్దకు ఆహ్వానించుటకు ఆయన ఆవిధముగా మాట్లాడెను. పాపములో పడిన మానవులతో దేవుని మాటలలో నిరీక్షణను కలిగించే కృప, దయ కనిపిస్తుంది. నేడు కూడా మనలను తన కృప, దయతో పిలుస్తున్న దేవుడిని ఏవిధముగా కనుగొనగలము?**

శుక్రవారం ఏప్రిల్ 2

## అదనపు అధ్యయనము

పాపులను మరియు విశ్వాస ఘాతకులను తిరిగి రమ్మని పిలిచిన సందర్భములు బైబిలులో ఎన్నో వున్నవి. కీర్తన 95:7,8; యెషయా 55:1,2,6,7; లూకా 15:3-7; లూకా 19:10తో పోల్చి చూడుడి. ఏ ఇతరులను మీరు కనుగొనగలరు?

మరియు ఎలెన్ జి వైట్ వ్రాసిన "పితరులు మరియు ప్రవక్తలు" నుండి "సృష్టి" పుటలు 44-51; శోధన మరియు తపనము పుటలు 52-62 మరియు విమోచన ప్రణాళిక పుటలు 63-70 చదువుడి.

"మీరు ఎక్కడ ఉన్నారు" అని దేవుడు పలికిన ఆ మూడు మాటలలో ఒక సువార్త మానము ఉందని నేననుకొనుచున్నాను. పారిపోయి పొదల మాటున

దాగియున్నవారి చెవులలోనికి అవి దూసుకొని వెళ్ళి ఉంటాయి. నిన్ను పోగొట్టుకొనుటకు దేవుడు సిద్ధముగా లేడు. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చినట్లు ఆయన వారిని వెదకుటకు వచ్చెను". –చార్లెస్ హేడన్ స్పర్జన్, దిట్రెజరీ ఆఫ్ ది బైబిల్, ది ఓల్డు టెస్టమెంట్ గ్రాండ్ రాపిడ్స్, ఎమ్.ఐ. జోండర్ వేన్ పబ్లిషింగ్ హౌస్, 1962 సంపుటి 1, పుట 11.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. దయగలవాడు మరియు సంరక్షించే దేవుడు మానవజాతిని వెదకుచున్నాడు కాబట్టి తండ్రి మరియు ఇప్పుడు యేసుక్రీస్తు ద్వారా వ్యక్తపర్చుచున్న ప్రేమకు మనము ఏవిధముగా స్పందించగలము?
2. దేవుని యొక్క సృష్టిలో ఒక ఉన్నతమైన స్థితిలో నుండి పతనమైపోయి విమోచన అవసరమైయున్న మానవుని గూర్చి బైబిలు వివరించుచున్న దృశ్యమునకు పరిణామ సిద్ధాంతము వివరించుచున్న దృశ్యమునకును ఉన్న తేడాను గమనించండి. ఈ రెండింటిలో ఏది ఎక్కువ నిరీక్షణను అనుగ్రహించుచున్నది? ఎందువలన?
3. మానవుడు సంతోషముగా జీవించుటకు ప్రేమ బాంధవ్యములు ఎంతవరకు అవసరము. అటువంటి బాంధవ్యము కలిగియుండుటకు దేవునితో సంబంధము కలిగియుండుట ఎందువలన అవసరము? ఆరోగ్యవంతమైన మానవ సంబంధాలను గూర్చి, అనగా తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య, భార్యభర్తల మధ్య, స్నేహితుల మధ్య ఉండవలసిన సంబంధాలను గూర్చి చర్చించండి.

**పాఠము యొక్క సారాంశము :**

దేవునికిని మనకును మధ్య ప్రేమతో కూడిన సహవాసము ఉండాలని ఆయన మనలను తన స్వరూపమందు సృజించెను. పాపము ప్రవేశించుట వలన ఆ మౌలిక సహవాసము చెడిపోయినను, రక్షణ ప్రణాళిక ద్వారా దానిని తిరిగి పునరుద్ధరించాలని దేవుడు కోరుచున్నాడు. ఆయన మీద మనము ఆధారపడిన వారముగా సృష్టికర్తతో మనము ఏకమైయున్నపుడు మాత్రమే మన జీవితమునకు సరియైన అర్థము ఉంటుంది.

❖❖❖